Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 11] AMARAVATI, TUESDAY, 23rd JULY, 2024.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 23rd July, 2024.

## L. A. Bill No. 11 of 2024

A BILL FURTHER TO AMEND THE DR. Y.S.R. UNIVERSITY OF HEALTH SCIENCES ACT, 1986.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Fifth year of the Republic of India as follows:

1. (1) This Act may be called the Dr. Y.S.R. University of Health Sciences (Amendment) Act, 2024. Short title and commencement.

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

2. In the Dr. Y.S.R. University of Health Sciences Act, 1986, for the words "Dr. Y.S.R. University of Health Sciences", wherever they occur, the words "Dr. N.T.R. University of Health Sciences" shall be substituted. Amendment of Act 6 of 1986.

Scanned with CamScanner

## STATEMENT OF OBJECTS AND REASONS

Dr. Nandamuri Taraka Rama Rao, Former Chief Minister of Andhra Pradesh had a great vision of improving quality of Medical Education and health care for the benefit of people of Andhra Pradesh. He had visualized the need for establishing a dedicated University exclusively taking care of Medical, Dental, Nursing and Allied health educational institutions. In order to realize the objective, he was instrumental in establishing the University of Health Sciences through Act No. 6 of 1986. In addition, he has established the University with headquarters at Vijayawada which had played a key role in development of Medical Education in the present State of Andhra Pradesh.

This is the first University in the entire country dedicated towards Medical Education and health Services. Recognizing his vision and contribution to the development of holistic Medical Education including all the health services, the Government has amended the Act and named as Dr. N.T.R. University of Health Sciences by Act No.4 of 1998 and 16 of 2006. Dr.N.T.R. University of Health Sciences over a period of time has immensely contributed for the development of medical education in Andhra Pradesh. Subsequently, the Government had amended the Act and renamed as Dr.Y.S.R. University of Health Sciences vide Act No. 19 of 2022.

Changing the name of the University as Dr. Y.S.R. University of Health Sciences created lot of issues for the students going for higher education for different countries.

In acknowledgment of the vision and yeoman services of Dr. Nandamuri Taraka Rama Rao, former Chief Minister of Andhra Pradesh, the Government has decided to restore the original name of Dr. N.T.R.University of Health Sciences, Vijayawada.

This Bill seeks to give effect to the above decisions.

**SATYA KUMAR YADAV**
Minister for Health, Family Welfare and
Medical Education

Scanned with CamScanner

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**SATYA KUMAR YADAV**
Minister for Health, Family Welfare and
Medical Education

Scanned with CamScanner

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Dr. Y.S.R. University of Health Sciences (Amendment) Bill, 2024, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**SATYA KUMAR YADAV**
Minister for Health, Family Welfare
and Medical Education

**PRASANNA KUMAR SURYADEVARA,**
Secretary General to State Legislature.

Scanned with CamScanner

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2024, జూలై నెల, 23 వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2024లోని 11వ శాసనసభ బిల్లు

డా. వై.ఎస్.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ చట్టము, 1986ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్భై అయిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును డా. వై.ఎస్.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ (సవరణ) చట్టము, 2024 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

1986లోని 6వ చట్టమునకు సవరణ.

2. డా. వై.ఎస్.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ చట్టము, 1986లో "డా. వై.ఎస్.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయము" అను పదములకు బదులుగా అవి ఎక్కడ వచ్చినను అక్కడ "డా. ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయము" అను పదములను ఉంచవలెను.

Scanned with CamScanner

## ఉద్దేశాలు – కారణాలు

ఆంధ్రప్రదేశ్ పూర్వపు ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనము కొరకు నాణ్యమైన వైద్య విద్యను మరియు ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచాలని గొప్పగా కలలుకన్నారు. ప్రత్యేకించి వైద్య, దంత, నర్సింగ్ మరియు అనుబంధ ఆరోగ్య విద్యా సంస్థల సంరక్షణ కొరకు అంకిత భావముతో పనిచేయు విశ్వవిద్యాలయమును స్థాపించవలసిన అవసరాన్ని ఆయన కాంక్షించారు. ఈ లక్ష్యమును సాధించే నిమిత్తము 1986లోని 6వ చట్టము ద్వారా ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ స్థాపనకు ఆయన కారకులయ్యారు. అంతేకాకుండా, విజయవాడ ప్రధాన కార్యస్థానముగా ఆయనచే స్థాపించబడిన విశ్వవిద్యాలయము ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్య విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషించింది.

ఇది, దేశము మొత్తములో వైద్య విద్య మరియు ఆరోగ్య సేవలకు అంకితమయిన మొదటి విశ్వవిద్యాలయము. అన్ని ఆరోగ్య సేవలతో సహా సంపూర్ణ వైద్య విద్యాభివృద్ధికి ఆయన దార్శనికత మరియు తోడ్పాటును గుర్తిస్తూ, ప్రభుత్వము చట్టమును సవరించి 1998లోని 4వ చట్టము మరియు 2006లోని 16 ద్వారా డా. ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయముగా నామకరణం చేసింది. కాలక్రమములో డా.ఎన్.టి.ఆర్ ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయము ఆంధ్రప్రదేశ్‌లో వైద్యవిద్య అభివృద్ధికి అపార తోడ్పాటును అందించింది. తదనంతరం ప్రభుత్వము చట్టమును సవరించి 2022లోని 19వ చట్టము ద్వారా డా. వై.ఎస్.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయముగా పేరు మార్చినది.

విశ్వవిద్యాలయ పేరును డా. వై.ఎస్.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయముగా మార్చుట వలన వివిధ దేశాలకు ఉన్నత విద్య కొరకు వెళుతున్న విద్యార్థులకు అనేక సమస్యలు ఉత్పన్నమైనవి.

ఆంధ్రప్రదేశ్ పూర్వపు ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు దార్శనికత మరియు సమయానుగుణ సేవలకు గుర్తింపుగా అసలు పేరైన "డా. ఎన్.టి.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయము" విజయవాడగా పునరుద్ధరించవలెనని ప్రభుత్వము నిర్ణయించినది.

ఈ బిల్లు పై నిర్ణయాలను అమలు చేయుటకు ఉద్దేశిస్తున్నది.

**సత్య కుమార్ యాదవ్**
ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు
వైద్య విద్య శాఖ మంత్రి

Scanned with CamScanner

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1 (2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినదే. దానిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

**సత్య కుమార్ యాదవ్**
ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు
వైద్య విద్య శాఖ మంత్రి

Scanned with CamScanner

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

డా. వై.ఎస్.ఆర్. ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు, 2024ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

సత్య కుమార్ యాదవ్
ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు
వైద్య విద్య శాఖ మంత్రి

ప్రసన్న కుమార్ సూర్యదేవర,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.

Scanned with CamScanner